www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక


NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక :334 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 21 శనివారం, ఫిబ్రవరి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 334 | Rangareddy | Editor : Yela.Purushotham | 21 Saturday , February 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# శ్రీ అయోధ్య రామ మందిరంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన
# భక్తి నినాదాలతో మారుమోగిన వేములకొండ





**వలిగొండ ఫిబ్రవరి20( నగర నిజం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో శ్రీ అయోధ్య రామ మందిరం వద్ద నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. డప్పు చప్పుళ్ల మధ్య "జై శ్రీరామ్" నినాదాలతో గ్రామం మొత్తం భక్తి పరవశంలో మునిగిపోయింది. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఈ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ధ్వజస్తంభానికి విరాళాన్ని శ్రీ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి రిష్మిత దంపతులు అందించగా, భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన మండపాన్ని కేసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి రాధిక దంపతులు విరాళంగా నిర్మించారు. విరాళదాతలను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన గ్రామ సర్పంచ్ ఎర్రుల వెంకటేశం మాట్లాడుతూ:"శ్రీ అయోధ్య రామ మందిరంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మా గ్రామ ప్రజల చిరకాల వాంఛ. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన ఈ పవిత్ర కార్యక్రమం నేడు విజయవంతంగా జరగడం ఎంతో ఆనందంగా ఉంది. విరాళదాతల సహకారంతో ఈ మహోత్సవం ఘనంగా నిర్వహించగలిగాం." అన్నారు. ఉపసర్పంచ్ సాయికుమార్ మాట్లాడుతూ:"ఈ ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేములకొండ గ్రామ ఐక్యతకు ప్రతీక. గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక వికాసానికి ఇది ఒక శుభారంభం అవుతుందని ఆశిస్తున్నాము." అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిపలుపుల రాములు గౌడ్ మాట్లాడుతూ:"శ్రీరాముని ఆశీస్సులతో గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషకరం. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తాము." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కేశిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ నరేష్ రెడ్డి, ఎస్.కె. రసూల్, మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశం, ధర్మాచారి, నరసింహాచారి, సత్తయ్య, గాజుల మల్లేశం, జడిగ సత్తయ్య, రవి, రాము, సాయి, కుమార్, కొయ్యగూర రామ మల్లయ్య, కాడిగళ్ల లింగయ్య, ఏర్పుల యాదయ్య, రామ నర్సు తదితర గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు గ్రామపంచాయతీ పాలకమండలి సిబ్బంది పాల్గొన్నారు. ఈ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం వేములకొండ గ్రామంలో భక్తి భావాన్ని మరింత బలపరిచిన చారిత్రాత్మక కార్యక్రమంగా నిలిచింది.

## నేడు వికారాబాద్‌కు ముఖ్యమంత్రి రాక

- ఏపీసీసీ శిక్షణ తరగతులు అనంతగిరి హరిత రిసార్ట్స్ లో ఏర్పాటు ప్రారంభోత్సవానికి రానున్న సీఎం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 నగర నిజం :** నేడు వికారాబాద్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఇంటెలిజెంట్ సీఎం సెక్యూరిటీ వింగ్ ఎస్పీ చటర్జీ, కృష్ణ , డిఎస్పి, తో కలిసి ఎస్ ఏ పీ గ్రౌండ్ లో హెలిప్యాడ్ ఏర్పాటు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ అదనపు కలెక్టర్ రాజేశ్వరిఆర్డిఓ వాసు చంద్ర, ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్ మున్సిపల్ కమిషనర్ విక్రం నరసింహారెడ్డి ఆర్ఎంబి అధికారి శ్రీధర్ వికారాబాద్ ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, ఆర్టీవో వెంకటరెడ్డి,డి ఎం హెచ్ ఓ స్వర్ణ కుమారి, ఎలక్ట్రిసిటీ డీఇ రవి ప్రసాద్,ఎక్సైస్ సూపరెంటెంట్, విజయ భాస్కర్, పిసిసి అధ్యక్షుడు ధారాసింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపూర్‌లో ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహణ



**భూపతిపూర్, రాయికల్ మండలం ఫిబ్రవరి 20(నగర నిజం):** ఈ రోజు భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాయికల్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 50 శాతం ఉపాధ్యాయులకు ఈ సంవత్సరపు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి శ్రీ శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ, కార్యక్రమంలో ఎజెండా ప్రకారం చర్చించిన మరియు నేర్చుకున్న అంశాలను తమ తమ పాఠశాలల్లో అమలు చేసి, విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు నూతన బోధన విధానాలను అనుసరించి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, రిసోర్స్ పర్సన్స్ వేల్పుల గంగారాజం, ఎలిగేటి నరేష్, సీఆర్‌పీ రాజేష్ గారు మరియు మండల పరిధిలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు. సమావేశం విజయవంతంగా ముగిసింది.

## పదిలో ఉన్నత ఫలితాలు సాధించాలి



**రాయికల్ ఫిబ్రవరి 20 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల మరియు భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన అంతర్గత నిర్మాణాత్మక మూల్యాంకనంపై జిల్లా పర్యవేక్షణ బృందం తనిఖీలు నిర్వహించింది. శ్రీ బి. వేణుగోపాల్ రావు గారి ఆధ్వర్యంలో బృంద సభ్యులు భీమనాతి లక్ష్మణ్ మరియు రమేష్ గార్లు విద్యార్థుల మార్కుల జాబితాలు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. మూల్యాంకన ప్రక్రియ సక్రమంగా నిర్వహించబడుతున్నదని వారు పరిశీలించి సూచనలు అందించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వార్షిక పరీక్షల్లో అధిక మార్కులు సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, సమయ నిర్వహణ, పునశ్చరణ విధానాలపై మార్గదర్శనం చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు ఉపాధ్యాయులు పొన్నం రమేష్ , మల్లేశం, గంగాజమున, నాగరాజు, శ్రీకాంత్ , సత్యనారాయణ, అలీ రాజా, పద్మజ, యాస్మిన్ ఫాతిమా, గంగాధర్, తిరుమల, భూపతిపూర్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, కమారుద్దీన్ వేణుగోపాల్, రాజగోపాల్ సురేష్, పుష్పలత భవానీ, శైలజ, వంశీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**మహబూబ్ నగర్ జిల్లా నగర నిజం ఫిబ్రవరి 20 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని గురువారం నాడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పునస్కరించుకొని యువశక్తి ఫౌండేషన్ మరియు మదిగట్ల గ్రామ యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఆశయాలను ఈ తరం యువత కొనసాగించాలని తెలిపారు. చత్రపతి శివాజీ గొప్పతనాన్ని, అయన చేసిన ధైర్య సహసలను, గొప్పతనాన్ని కొనియాడారు. చత్రపతి శివాజీ ఆశయాలకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. రక్తదానంపై యువతకు అవగాహన కల్పించి సందేశం ఇచ్చారు. రక్తదానం ప్రాణదానం ఒకరు రక్తదానం చేయడం ద్వారా ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. ప్రతిరోజు గర్భిణీ స్త్రీలు, డయాలసిస్, క్యాన్సర్,తలసీమియా, ఆపరేషన్ లాంటి వ్యక్తులకు రక్తం ఎంతో అవసరమని తెలిపారు అనంతరం 45 యూనిట్ల బ్లడ్ ని పాలమూరు జిల్లా ప్రభుత్వ హాస్పత్రికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదిగట్ల గ్రామ యువకులు వెంకటేష్ టీం, కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు, ప్రభుత్వ ల్యాబ్ టెక్నిసియన్స్ పాల్గొన్నారు.

## ఎంపీటీసీ - జడ్పిటిసి ఎన్నికలను చట్టబద్ధంగా 42% బిసి



- రిజర్వేషన్లతో జరపాలని భారీ ప్రదర్శన.

**హైద్రాబాద్ ఫిబ్రవరి 20 (నగరనిజం)**ఎంపిటిసి-జడ్పిటిసి ఎన్నికలలో బీసీలకు 42 శాతం చట్టబద్దంగా కల్పించిన తర్వాత ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ బీసీ జీవిసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఇంద్ర పార్క్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రాష్ట్ర బి.సి విద్యార్ధి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ళ సతీష్, రాష్ట్ర బి.సి యువజన సంఘం అధ్యకులు జిల్లపల్లి అంజి, రాష్ట్ర బి.సి ఐఖ్య వేదిక అధ్యకులు అనంతయ్య. రాష్ట్ర బి.సి / SC/ST హాస్టల్ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పర్లగోర్ల మోడీరాందేవ్, రాష్ట్ర బి.సి సంఘం అధ్యక్షులు రాజేందర్ మరియు బి.సి నాయకులూ భీం రాజు అంటి గౌడ్, శివ కుమార్ యాదవ్, నరేష్ గౌడ్ వివిధ నాయకులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శన ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీలకు చట్టబద్దంగా 42 శాతం కల్పించాలని తర్వాత ఎన్నికలకు వెళ్లాలని కోరాడు. ఇప్పుడు ఇక ముందు జరిగే పూజ గ్రాజ ఎన్నికలలో ఎట్టి పరిస్థితులలో 42 శాతం కు పెంచే వరకు వదిలిపెట్టి లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 42 శాతం కు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళతామని కొన్ని వందలసార్లు ప్రకటించి మోసం చేసి సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలకు వెళ్లారు. బీసీలకు అన్యాయం చేశారు.

## "ఇందిరమ్మ ఇళ్లు" పనులపై ఎం.పీ.డీఓ జి. జలేందర్ రెడ్డి విస్తృత పర్యటన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి



**వలిగొండ డిసెంబర్20( నగరనిజం ):**ఈ రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలేందర్ రెడ్డి గారు నాగారం గ్రామ పంచాయతీని ఉదయం 9 గంటల నుండి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్శనలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ యం.డి. సాలేహ గారు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్లు" నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామంలో మంజూరైన 25 ఇళ్లలో ఇంకా నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న సుమారు 22 ఇళ్ల పనులను పరిశీలించి, ఖర్చు రూ. 5 లక్షలు మించకుండా ప్రభుత్వం నిర్ణయించిన పరిమితిలోనే నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి కాంట్రాక్టర్లు ఎటువంటి అదనపు మొత్తాలు వసూలు చేయరాదని కఠినంగా హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఔషధాల నాణ్యతపై విచారించారు. తదుపరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించి కార్యక్రమం అమలు పురోగతిపై ఆరా తీశారు. నర్సరీ కేంద్రంలో మొక్కల సంఖ్య, వాటి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆదేశించారు. వారానికి ఒకసారి నివేదిక సమర్పించాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ మరియు ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై విచారించి, వారి ఆరోగ్య అవసరాల మేరకు వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. రోజూ అంగన్‌వాడి కేంద్రానికి హాజరు కావాలని సూచించారు. చివరగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి అన్ని రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించబడుతూ ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.

# త్వరలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ..!!





- అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కళ
- కాంగ్రెస్ ప్రభుత్వంతో
- సహకారం నెరవేరనుంది

**నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 20:** అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేర్చే విధంగా త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ శివారులో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ ను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనికొన్ని గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కూడ చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు పూర్తిగా మౌలిక సదుపాయలు కల్పించిన వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అర్హుల జాబితా సిద్దం చేసి నిరుపేదలై ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం లేని అర్హులైన వారికీ నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ ను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సమైఖ్య భవనానికి భూమి పూజ

- రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో లింగారెడ్డి పేటలో నిర్మాణం ప్రారంభం: రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు శివ్వగౌని పెంటా గౌడ్.





**మెదక్ బ్యూరో : నగర నిజం : మనోహరాబాద్, ఫిబ్రవరి 20** మనోహరాబాద్ మండలం లింగారెడ్డి పేట గ్రామంలో రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించబోయే మహిళా సమైఖ్య భవన నిర్మాణానికి రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు శివ్వగౌని పెంటా గౌడ్ శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామ మహిళల సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ మధు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ లక్ష్మి, వార్డు సభ్యులు తిరుపతి గౌడ్, రాజు, షేక్ షాలిమ, సువర్ణ, కార్యకర్తలు సురేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్, వెంకట్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# భీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం హుండీ లెక్కింపు



**నగర నిజం ఫిబ్రవరి 20** సంగారెడ్డి జిల్లా భీరంగూడ గుట్టపై వెలిసిన స్వయంభు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది సమక్షంలో లెక్కింపు చేపట్టారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ. 8,62,677గా నమోదైంది. దర్శనం టికెట్లు, టెండర్లు, అన్నదానానికి వచ్చిన విరాళాలు తదితర మార్గాల ద్వారా మొత్తం రూ. 80,92,132 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో శశిధర్ గుప్తా తెలిపారు. భక్తుల విశ్వాసంతో ఆలయానికి భారీగా ఆదాయం సమకూరిందని, దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ నిధులను వినియోగించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# పెద్దతూప్ర లో రోడ్డు స్థలం ఆక్రమణ

- పెద్దతూప్ర - మహేశ్వరం దారిలో దేవుడి ప్రతిమ తో రోడ్డు స్థలం కబ్జా...!
- అదే దారిలో ఆక్రమణలకు సిద్ధమవుతున్న మరికొందరు..?



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లో భూముల ధరలకు రెక్కలు రావడంతో ప్రభుత్వ భూములు అన్ని అక్రాంతమవుతున్నాయి. చెరువులు... కుంటలతో పాటు చివరికి రోడ్లను సైతం ఆక్రమించుకుంటున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్ర వద్ద రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూమి పై కన్నేసిన కొందరు స్థానికులు.... ప్రభుత్వ భూమిపై కర్చీఫ్ వేసేశారు. దీంతో అదే దారిలో మరికొందరు సైతం ఇక్కడ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి చాప కింద నీరులా ప్రయత్నాలు సాగిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. శంషాబాద్ వద్ద రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఇక్కడ భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో ప్రభుత్వ భూములకు రక్షణ కరువవుతోంది. బరితెగిస్తున్న అక్రమార్కులు....చెరువులు కుంటలతో పాటు ప్రభుత్వ భూములను స్వాహా చేసేస్తున్నారు. తాజాగా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర - మహేశ్వరం వెళ్లేదారిలో రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి తెర లేపారు. ఈ మేరకు రాత్రికి రాత్రి దేవుడి ప్రతిమను పెట్టి దర్జాగా రోడ్డు స్థలంపై కర్చీఫ్ వేసేయడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. దీంతో మరికొందరు సైతం ఇదే తరహాలో రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ఇప్పటికే ఫిర్యాదు అందినప్పటికీ రాజకీయ ఒత్తిళ్ళ కారణంగా చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకంజ వేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఇప్పటికైనా స్పందించి పెద్దతూప్ర లో ప్రభుత్వ భూములు, రోడ్డు స్థలాలను ఆక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన షఫీ ఉల్లాకు న్యాయవాదుల ఘన సత్కారం



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 20 (నగర నిజం):** సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపెల్లి లింగయ్య తో కలిసి బీసీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రీధర్ దూగుంట్ల షఫీ ఉల్లాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, మహిళ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షఫీ ఉల్లా మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం అలాగే సూర్యాపేట పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో ముందుండి పనిచేస్తానని అన్నారు. శ్రీధర్ దూగుంట్ల మాట్లాడుతూ న్యాయవాదిగా సేవలందిస్తూ ప్రజాసేవలో కూడా ముందుండి పలుమార్లు కౌన్సిలర్‌గా గెలిచి ప్రస్తుతం వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపెల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, ఉపాధ్యక్షులు గుంటూరు మధుతో పాటు కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# బి.ఎన్. రెడ్డి నగర్ అభివృద్ధికి సహకారం అందించిన ఎంపీ ఈటల రాజేందర్‌కు సత్కారం



**ఎల్బీనగర్ ఫిబ్రవరి 20 (నగర నిజం):** బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి కోసం అత్యధికంగా నిధులు మంజూరు చేయడంలో సహకరించినందుకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌ను డివిజన్ నాయకులు ఘనంగా సత్కరించారు. షామీర్పేట్‌లోని ఆయన నివాసంలో బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, హయత్‌నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీ ఈటల రాజేందర్ అందించిన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ డివిజన్ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరలోనే ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, సీనియర్ నాయకులు రవిశంకర్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హయత్‌నగర్‌లో “ఫారెస్ట్ అరేబియన్ మండి హౌస్” ఘన ప్రారంభం

## అరేబియన్ రుచులతో వినియోగదారులకు కొత్త అనుభూతి





**హయత్‌నగర్, ఫిబ్రవరి 20 (నగర నిజం):** హయత్‌నగర్ డివిజన్ పరిధిలో ఐసిఐసిఐ బ్యాంక్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన “ఫారెస్ట్ అరేబియన్ మండి హౌస్ రెస్టారెంట్‌ను“ నిర్వాహకులు “ఎం.చైతన్య రెడ్డి,“ “కె. భరత్ రెడ్డి,“ “పి.సుభాష్ రెడ్డి“ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, అరేబియన్ సంప్రదాయ వంటకాల అసలైన రుచిని నగర ప్రజలకు అందించాలనే లక్ష్యంతో మండి హౌస్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, యువత మరియు ఫుడ్ ప్రియులకు అనుకూలంగా పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. మా దగ్గర ప్రత్యేకతలుగా వివిధ రకాల అరేబియన్ మండి వంటకాలు, ప్రత్యేక మసాలాలతో తయారుచేసే చికెన్ మండి, మటన్ మండి, ఫ్యామిలీ ప్యాక్ మెనూలు, అలాగే తక్కువ సమయంలో వేడి వేడి ఆహారం అందించే సదుపాయం ఉంటుందని తెలిపారు. రుచితో పాటు నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. హయత్‌నగర్ ప్రాంత ప్రజలు కొత్త రుచులను ఆస్వాదించేందుకు ఈ మండి హౌస్ మంచి కేంద్రంగా మారుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సందడిగా సాగి సందర్శకులను ఆకట్టుకుంది.

# జెఎన్ జె హెచ్ ఎస్ డైరెక్టర్ పోస్టుకు టీం జెఎన్ జె తరఫున పోటీ ఎం. సాగర్ కుమార్ పోటీ

- పి వి రమణా రావు, కి. అశోక్ రెడ్డి తోడుగా. సాగర్ కుమార్ ను ఎన్నుకోవాలి
- శుక్రవారం నామినేషన్ దాకలు చేసిన ఎం. సాగర్ కుమార్
- 2026 మార్చి 1 న జెఎన్ జె హెచ్ ఎస్ డైరెక్టర్ పోస్టుకు ఎన్నికలు



**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నగరనిజం న్యూస్ );**పేట్ బషీరాబాద్, నిజాం పేట్ లలో JNJHSకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 70 ఎకరాలను సాధించుకునేందుకే ఎుఖఎ జీబీజీ పోరాటం చేస్తోంది. ఈ పోరాటం విజయవంతం అయ్యేందుకు JNJHSలో Team JNJ తరఫున ప్రస్తుతం ఉన్న ఇద్దరు డైరెక్టర్లకు (పి వి రమణా రావు, కి. అశోక్ రెడ్డి) తోడుగా మరొక డైరెక్టర్ పోస్ట్ కు ఎం. సాగర్ కుమార్ శుక్రవారం నామినేషన్ దాకలు చేసారు. 2026 మార్చి 1 న జెఎన్ జె హెచ్ ఎస్ డైరెక్టర్ పోస్టుకు ఎన్నికలు జరుగనున్నాయి. JNJHS ఒక డైరెక్టర్ పోస్టుకు జరిగే ఎన్నికల్లో ఎుఖఎ JNJ తరఫున పోటీ చేస్తున్న ఎం. సాగర్ కుమార్ ను ఎన్నుకోవాలని జీబీజీనూ గౌరవ సభ్యులను పి వి రమణా రావు, అశోక్ రెడ్డి కోరారు.

**Team JNJ లక్ష్యాలు:**

పేట్ బషీరాబాద్, నిజాం పేట్ లలో ప్రభుత్వం కేటాయించిన 70 ఎకరాలను స్వాధీనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తామని సాగర్ కుమార్ ఎన్నికైన మరు రోజు నుండి న్యాయ మార్గంలో పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాల సాధనకు లీగల్ గా ఉన్న సమస్యలను న్యాయ నిపుణుల సలహాలు, సూచనలతో అధిగమిస్తాం. సభ్యులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం మన్నారు.తాము SPIRIT OF THE JUDGEMENT జర్నలిస్టులకు వ్యతిరేకం కాదు. BOD సమావేశాన్ని ప్రతి నెలా నిర్వహిస్తాం. సమావేశ జరిగే ముందు సభ్యులకు చెబుతాం. సమావేశం వివరాలను వెంటనే తెలియచేస్తామన్నారు. ప్రతి 6 నెలలకు ఒకసారి సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తాం. 2025 జూన్ , జూలై వరకు ఇంటి స్థలాలను ఇస్తామని ఫ్రెండ్స్ ప్యానెల్ గత సంవత్సరం ఫిబ్రవరి ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఫ్రెండ్స్ ప్యానెల్ తుంగలో తొక్కి, ఇప్పుడు మళ్ళీ పోటీ చేస్తోంది. ఫ్రెండ్స్ ప్యానెల్ తరఫున గెలిచి ప్రెసిడెంట్, వైస్ – ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల్లో కి వచ్చిన వాళ్లు గత ఏడాది నుండి సభ్యులకు ముఖం చూపేందుకు కూడా ఇష్టపడ లేదు . జూన్, జూలై లోగా కాదు కదా ఇప్పటికి స్థలాలు ఇవ్వ లేదు. 18 ఏళ్లుగా జీబీజీనూ సభ్యులు కన్న కలలను ఫ్రెండ్స్ ప్యానెల్ నిర్వీర్యం చేసి, ఇప్పుడు హైదరాబాద్ నగరానికి సుదూరంగా ఉన్న ఫోర్త్ సిటీకి వెళదాం అంటున్నారు. సభ్యులు గమనించాలని వారు సబ్యులను కోరారు. వంశీ శ్రీనివాస్ ఫ్రెండ్స్ ప్యానెల్ వాళ్లకు పేట్ బషీరాబాద్, నిజాంపేట్ భూములను తీసుకుని సభ్యులకు మొదటి నుంచి ఇవ్వాలని లేదు. ఇందులో కుట్రలు, కుతంత్రాలు ఉన్నాయి. అందుకే ఇప్పటి ఈ రెండు స్థలాల స్వాధీనానికి పని చెయ్యలేదు. సభ్యులను మభ్యపెట్టడమే వారి లక్ష్యం అనిపిస్తోందని, ఈ నేపథ్యంలో Team JNJ అభ్యర్థి ఎం. సాగర్ కుమార్ గారికి మద్దతు ఇవ్వాలని సభ్యులను కోరారు. దివంగత సభ్యుల నామినీలకు ఓటు హక్కు కల్పిస్తా మన్నారు. బైలాస్ లో అవసరమైన మార్పులు చేస్తాం. ఒక్క సభ్యుడికి కూడా అన్యాయం జరగకుండా బైలాస్ మారుస్తామని తెలిపారు. చట్టపరంగా, న్యాయ పరంగా విలువైన పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలను ఎలాంటి అడ్డంకులు లేకుండా సభ్యులకు అంద చేయాలన్నదే TEAM JNJ అంతిమ లక్ష్యం అని వారు స్పష్టం చేసారు.

# భవన్స్ న్యూ సైన్స్ కాలేజీ లో రెండు రోజులపాటు వైభవంగా వాణిజ్య ఉత్సవం

**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నగరనిజం న్యూస్ );** భవన్స్ న్యూ సైన్స్ కాలేజ్ 2026 ఫిబ్రవరి 18 మరియు 20 తేదీలలో రెండు రోజుల వాణిజ్య ఉత్సవం, వాణిజ్య దీపిక 2026ను నిర్వహించింది. "వాణిజ్యంలో డిజిటలైజేషన్‌ను మార్చడం: కృత్రిమ మేధస్సు ప్రభావం" అనే అంశంపై కేంద్రీకృతమైన ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో వాణిజ్య శాఖ ఎంతో ఉత్సాహంగా మరియు వైభవంగా నిర్వహించింది. ఈ ప్రతిష్టాత్మక ఉత్సవం వాణిజ్య రంగంలో కృత్రిమ మేధస్సు యొక్క పరివర్తన పాత్రను అన్వేషించడంపై దృష్టి సారించింది మరియు డిజిటలైజేషన్‌లో సమకాలీన పరిణామాలను హైలైట్ చేసింది. ఈ కార్యక్రమానికి గౌరవ నీయ ముఖ్య అతిథిగా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ICSI) సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు ఆర్. వెంకటరమణ హాజరయ్యారు. గౌరవ అతిథిగా, ఎస్. రాధాకృష్ణన్, AI`ఆధారిత యుగంలో వాణిజ్య భవిష్యత్తుపై అంతర్దృష్టితో కూడిన ఆలోచనలతో సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గౌరవనీయ ప్రిన్సిపాల్ డాక్టర్. పేరాల కృష్ణారావు అధ్యక్షత వహించారు, ఆయన ప్రేరణాత్మక ప్రసంగం వాణిజ్య విద్యార్థులలో డిజిటల్ నైపుణ్యాలు మరియు ఆవిష్కరణల ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. చైర్మన్ డాక్టర్. ఎస్. జైకిషన్, సాంకేతిక పురోగతి మరియు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ వ్యాపార ధోరణు లకు అనుగుణంగా విద్యార్థులను ప్రోత్సహించారు. సలహా దారు డాక్టర్ వై. అశోక్, ఫైనాన్స్, అకౌంటింగ్, టాక్సేషన్ మరియు బిజినెస్ అనలిటిక్స్ లలో కృత్రిమ మేధస్సు యొక్క పెరుగుతున్న ప్రభావాన్ని హైలైట్ చేశారు. ముఖ్య అతిథి ఆర్.



వెంకటరమణ తన ముఖ్య ప్రసంగంలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్పొరేట్ పాలన, సమ్మతి నిర్వహణ మరియు ఆర్థిక వ్యవస్థలను ఎలా విప్లవాత్మకంగా మారుస్తుందో వివరించారు. గౌరవ అతిథి ఎస్. రాధాకృష్ణన్ డైనమిక్ కామర్స్ ల్యాండ్‌స్కేప్‌లో పోటీతత్వాన్ని కొనసాగించడానికి డిజిటల్ సామర్థ్యాలతో తమను తాము సన్నద్ధం చేసుకోవ డానికి విద్యార్థులను ప్రేరేపించారు. ఈ ఫెస్ట్‌లో భాగంగా, క్విజ్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు, రంగోలి మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలు వంటి అనేక ఆకర్షణీయమైన పోటీలు నిర్వహించబడ్డాయి, అన్నీ డిజిటల్ పరివర్తన మరియు వాణిజ్యంలో AI అనే ఇతివృత్తంతో అనుసంధానించ బడ్డాయి. విద్యార్థులు తమ విశ్లేషణాత్మక మరియు సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించి అద్భుతమైన సృజనాత్మకత మరియు ఉత్సాహంతో పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలకు ప్రముఖులు బహుమతులు మరియు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు చురుకైన భాగస్వామ్యంతో, దీని గొప్ప విజయానికి దోహదపడింది. ఈ ఫెస్ట్‌ను ప్రోగ్రామ్ కన్వీనర్ శ్రీమతి కె. అర్చన మరియు సహ-కన్వీనర్ శ్రీమతి ఎ. మాధవి మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా నిర్వహించారు, వాణిజ్య శాఖలోని అన్ని అధ్యాపక సభ్యుల అంకితభావ కృషితో పాటు. వాణిజ్య దీపిక 2026 అద్భుతంగా ముగిసిం ది, విద్యార్థులు వాణిజ్య రంగంలో డిజిటల్ పరివర్తన మరియు ఆవిష్కరణలను స్వీకరించడానికి ప్రేరణనిచ్చింది.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి



**మహేశ్వరం ఫిబ్రవరి 20 ,(నగరనిజం) :** నేడు (శనివారం) విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. పెండ్యాల సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా మన్ సాన్ పల్లీ, పెండ్యాల, డబిల్ గూడా, రామచంద్రగూడ, కల్వకోలు, గ్రామాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే తుక్కుగూడ సబ్ స్టేషన్ లో పరిధిలోని తుక్కుగూడ, సర్దార్ నగర్, బాసావ్ గూడా, నార్త్ స్టార్, పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ అవుట్ డోర్ మీడియాకు న్యాయం చేయాలి

- తెలంగాణ అవుట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ జిహెచ్ ఎంసి కార్యాలయం ముట్టడి




**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నగరనిజం న్యూస్);**తెలంగాణ అవుట్ డోర్ మీడియాకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ అవుట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (టామీ) ఆధ్వర్యంలో శుక్రవారం +ఎవీజ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసిపల్ శాఖ ముఖ్యమంత్రి దగ్గర ఉండటంతో మా అసోసియేషన్ కు గత 2 సంవత్సరాల నుండి అపోయింట్మెంట్ లేక ఇబ్బంది పడుతున్నాం మా సమస్యలు పరిష్కరించడానికి అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పుడు ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకు వస్తుంది, ఇదిచాలా మంచి విషయం కానీ ఈ పాలసీ వల్ల ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న 450 కంపెనీలు రోడ్ మీద పడేసి ఒక మూడు కంపెనీ లకు మాత్రమే వ్యాపార అవకాశాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ బిల్డింగ్ పైన ఇప్పుడు ఉన్న వేలాది హోర్డింగ్స్ ( =శీశీట్ శీజూ ) తీసేసి కొంతమందికే 2,3 కంపెనీలు మాత్రమే వ్యాపారం చేసుకొనే పరిస్థితి కల్పిస్తున్నారు అని వాపోయారు. ఇక్కడ ప్రైవేట్ భవనాల మీద మరియు ప్రైవేట్ భూముల్లో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి పన్నులు చెల్లించే వాటిని తొలగించి, ప్రభుత్వ భూముల్లో = అండ్ దీ రోడ్ల మీద ఎలాంటి పన్నులు లేకుండా 2 లేదా 3 ఏజెన్సీ లను ప్రభుత్వం సమర్థిస్తున్నట్లు ఆ పాలసీ వస్తుంది వాఎరు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొంతమంది కోసం +జూ చీశీ. 68 తీసుకొచ్చి సిటీని వాళ్లకు సంబంధించిన వారికి కట్టబెట్టారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోంది అనిపిస్తుంది.. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వళ్ళ రాష్ట్రంలో షుమారు 450 ఏజెన్సీలు 50 వేల కుటుంబాలు రోడ్ న పడతాయి, రాష్ట్రంలో ప్రత్యేకంగా హైదరాబాద్ లో 1927 నుండే అవుట్ డోర్ హోర్డింగ్ లు ఉండేవి. అలాగే ఇప్పుడు కూడా మన దేశంలో అన్ని రాజధానుల్లో ప్రైవేట్ బిల్డింగ్స్ పైన హోర్డింగ్స్ ఉన్నాయి, దయచేసి అనుమతి ఇస్తూ తగిన (ఝటవ్ఎ,ంఙఓవ టశ్రీశీశీతీం తీవస్త్రబశ్రీఫ్ఱశీఅం)జాగ్రత్తలు తీసుకోవాలి అని వారు విజ్ఞప్తి చేసారు. ఇక నైనా ప్రభుత్వం మధ్యవర్తుల మాటలని మరియు ఒక మూడు ఏజెన్సీల మాటలని పక్కన పెట్టి అందరికీ ఆమోదయోగ్యమైన పాలసీని తీసుకొచ్చి మమ్మల్ని ఆదుకోవాలి అని వారు ముఖ్యమంత్రి ని కోరారు.

# వాల్ట్ బై విరాట్ కోహ్లీజిమ్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ సందర్శించారు





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నగర నిజం ప్రతినిధి):**ప్రఖ్యాత క్రికెటర్ విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ ప్రేరణతో రూపుదిద్దుకున్న ప్రీమియం స్థాయి వ్యాయామశాల "వాల్ట్ బై విరాట్ కోహ్లీ" జూబ్లీహిల్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ ఆధునిక వ్యాయామశాలను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఈరోజు సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, విరాట్ కోహ్లీ ఆరోగ్యంపై చూపుతున్న అంకితభావం యువతకు ఆదర్శమని, ఈ తరహా కేంద్రాలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ వ్యాయామశాలలో ప్రపంచస్థాయి పరికరాలు, విశ్రాంతి మండపాలు, ప్రత్యేక వ్యాయామ విభాగాలు, యోగా శిక్షణ కేంద్రం, అలాగే గ్లూట్ బిల్డర్ విభాగం వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. "ఫిట్‌నెస్‌కు మించి" అనే సూత్రంతో నడుస్తున్న ఈ కేంద్రం కేవలం శారీరక దృఢతకే కాకుండా విశ్రాంతి, పోషకాహారం, మానసిక సమతుల్యత వంటి అంశాలపైనా దృష్టి సారిస్తోంది. దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ఈ వ్యాయామశాల శ్రేణి ఇప్పటికే ఢిల్లీ, హైదరాబాద్ (జూబ్లీహిల్స్) వంటి ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. త్వరలో మరిన్ని నగరాల్లో కొత్త శాఖలను ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కర్రీ గుట్టలో తక్షణమే కూంబింగ్ నిలిపి వేయాలి

- సీపీఐ ( ఎమ్ ఎల్) చంద్ర పుల్లా రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్



**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నగరనిజం న్యూస్ );** కర్రీ గుట్టలో క్యూబింగ్ చర్యలు తక్షణమే నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వ న్నీ సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు. మావో యిస్టులు చర్చలకు వచ్చేందుకు మార్గం సుగమం చేయాలని కోరారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు మావోయిస్టులు సైతం జనజీవన స్రవంతిలో ప్రభుత్వం పిలుస్తూ మరోవైపు సాయుధ బలగాలతో క్యూబింగ్ నిలిపి వేయకుండా ఎన్కౌంటర్ లకు పాల్పడడం అంటే బీజేపీ ప్రభుత్వం ద్వంద నీతిని పాటిస్తుంది, అడవిలో లక్షల కోట్ల రూపాయల ఖనిజ సంపద కోసం, మహారాష్ట్ర, చెట్టిస్గడ్,జార్కండ్, లో లక్షలాది చెట్లు నరికి వేయటం నిలిపి వేయాలని సూచించారు ,ఒక దగ్గర చెట్టును తొలించాలంటే మరో ప్రాంతంలో కొత్త మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని గ్రీన్ ట్రై బ్యూ నల్ తీర్పును అడ్డం పెట్టుకొని ఈ చేర్యాల కు పాల్పడడం పై మండి పడ్డారు,అడివిలో ప్రకృతి సహజంగా పెరిగిన చెట్లను కొట్టేసి, వేరే ప్రాంతంలో ఈ న్నీ చెట్లు పెంచడం సాధ్యమా అని ప్రశ్నించారు, కార్పొరేట్ కంపెనీలకు ఖనిజ సంపద ను అప్పగించడం కోసం బీజేపీ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటుందని విమర్శించారుమావోయిస్టు పేర్లతో మానవ హ న నానికి పాల్పడడం ,మానవత్వ నీ కే మచ్చ అని పేర్కొన్నారు,విశాల దృక్పథంతో అలో చించి అడవుల నుండి సాయుధ బలగాలను వెన్నకి రప్పించి,కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు లతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వం న్నీ సీపీఐ( ఎమ్ ఎల్) చందు పుల్లా రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు

## హెయిల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యం టైలరింగ్ సర్టిఫికెట్స్ పంపిణీ



**చిట్యాల ఫిబ్రవరి 20 (నగరనిజం న్యూస్ );**హెయిల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యం లో నల్గొండ జిల్లా చిట్యాల పట్టణం లో , టైలరింగ్ నేర్చుకున్న (100) వంద మంది మహిళా మణులకి చారిటబుల్ ట్రస్ట్ తరపునుంచి టైలరింగ్ సర్టిఫికెట్స్ పంపిణీ చేసారు. ఈకార్యక్రమం చిట్యాల న్యూ మున్సిపల్ చైర్మన్ పందిరి గీత , శ్రీలత, షరీఫ్ ఉన్నిసా సమక్షంలో జరిగినది. ఈ కార్యక్రమ లో హెయిల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ సీఈవో, డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి చారిటీ మెంబర్స్ పోలంకి జగదీష్ కుమార్, ఎం మురళి, జి శశి కుమారి, జి రాజు, బి హేమలత, ఎం సావిత్రి,పి కవిత, జ.జోస్ఫిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వీరుల విగ్రహాలను నిర్మించడానికి ప్రభుత్వం, జిహెచ్ఎంసి అనుమతి ఇవ్వాలి

- **ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో భారీ ర్యాలీ**



**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నగరనిజం, న్యూస్ );**ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే మరియు బిజెపి సీనియర్ నాయకుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో రామంతపూర్‌లో భారీ ర్యాలీ ఈ భూమి యొక్క సాంస్కృతిక, దేశభక్తి, ఆధ్యాత్మిక వీరుల విగ్రహాలను నిర్మించడానికి ప్రభుత్వం మరియు జిహెచ్ఎంసి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీకి నాయకత్వం వహించారు. నిజాం పాలన మరియు రజాకర్ దురాగతాలకు వ్యతిరేకంగా పోరాడిన ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బిజెపి ప్రస్తుత తరం మరియు భవిష్యత్తు తరానికి సామాజిక సంస్కర్తలు స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర మరియు త్యాగాలను తెలుసుకోవాలని అన్నారు. సర్దార్ సర్వైపప్పన్నగౌడ్, సంతసేవాళ్ళు, ధన్వంతరి, పివి నరసింహారావు, అటల్‌బిహారి వాజ్‌పేయి, భీష్మ, పాండుగ సాయిన్న విగ్రహాలకు పూలమాలలు వేశారు. సాంస్కృతిక వీరుల బోధనలను అనుసరిస్తామని పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు. వేలాది మంది వీరుల చిత్రపటాలను మోసుకెళ్లారు.

## గంజాయితో పట్టుబడ్డ ఇద్దరు యువకులు.

- **నిందితుల నుండి 10 కిలోల గంజాయి మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం.**
- **కందుకూరు సీఐ కే సీతారామ్.**



**మహేశ్వరం ఫిబ్రవరి 20, (నగరనిజం) :** గంజాయితో ఇద్దరు యువకులు పట్టుబడిన సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది సీఐ కే సీతారామ్ తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు పోలీస్ స్టేషన్ నేదునూరు గేటు వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో పక్కా సమాచారంతో పోలీసులు అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా గంజాయి లభించిందని తెలిపారు. గంజాయితో పట్టుబడ్డ యువకులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. నిందితుల నుండి పది కిలోల గంజాయి మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరికి గంజాయి సరఫరా చేసిన శాంతి పరారీలో ఉన్నారని తెలిపారు. వారిని పట్టుకునెందుకు ప్రత్యేక టీం ఏర్పాటుచేసి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సీతారామ్ తెలిపారు.

# త్రివేణి 'ఫన్ ఫెస్ట్'లో విద్యార్థుల ప్రతిభా జ్యోతి వెలుగులు





- **మైండ్ మేనేజ్‌మెంట్ నిపుణుడు వంగీపురపు రవికుమార్ సందేశం**
- **"మనస్సును గెలిస్తేనే విజయం మీ సొంతం"**
- **32 ఏళ్ల విశ్వాసం వేలాది విజేతల పునాది**

**త్రివేణి విద్యాసంస్థలు: సి.ఎస్.ఓ సుబ్బారావు**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నగర నిజం ప్రతినిధి):** నగరంలోని పీ.వి.ఆర్. గార్డెన్స్ వేదికగా జరిగిన త్రివేణి విద్యాసంస్థల వార్షికోత్సవం 'ఫన్ ఫెస్ట్' విద్యార్థుల ప్రతిభా జ్యోతులతో కళకళలాడింది. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతుల్లో, చిన్నారుల చిరునవ్వుల మధ్య ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. నర్సరీ నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ వేదికను సందడిగా మార్చారు.మనస్సును గెలిస్తేనే విజయం మీ సొంతం: వంగీపురపు రవికుమార్ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ హెచ్.ఆర్. మరియు మైండ్ మేనేజ్‌మెంట్ నిపుణుడు శ్రీ వంగీపురపు రవికుమార్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. "మనస్సును జయించగలిగినవారే నిజమైన విజేతలు. చిన్నతనం నుంచే మానసిక దృఢత్వం, క్రమశిక్షణ అలవర్చుకోవడం ఎంతో ముఖ్యం," అని అన్నారు.అతను ఇంకా మాట్లాడుతూ "త్రివేణి విద్యాసంస్థలు పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిని భావి భారత నాయకులుగా తీర్చిదిద్దడం అభినందనీయమైన విషయం. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలి," అని సూచించారు. 32 ఏళ్ల నమ్మకం, వేలమంది విజేతలు: సి.ఎస్.ఓ సుబ్బారావుత్రివేణి విద్యాసంస్థల సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ శ్రీ సుబ్బారావు మాట్లాడుతూ "గత 32 ఏళ్లుగా త్రివేణి విద్యాసంస్థలు వేలమంది విద్యార్థులను విజయ మార్గంలో నడిపించాయి. చిన్నారి నర్సరీలో అడుగుపెట్టిన రోజునుంచి పదవ తరగతికి చేరేసరికి అతడు బాధ్యతాయుతమైన పౌరుడిగా మారేలా మేము శిక్షణ ఇస్తున్నాం. ఈరోజు ఫన్ ఫెస్ట్‌లో పిల్లల ప్రతిభ చూసినపుడు ఆ శ్రమ ఫలించినట్టు అనిపిస్తోంది," అన్నారు.తల్లిదండ్రుల విశ్వాసమే తమ ప్రేరణగా ఉందని, మూడు దశాబ్దాల విద్యా సేవ పయనం ఇదే ఉత్సాహంతో కొనసాగుతుందని తెలిపారు .సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులుఫన్ ఫెస్ట్‌లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య రూపకాలు, దేశభక్తి ప్రదర్శనలు, సాంప్రదాయ నాటికలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. చిన్నారుల ముద్దు మాటలు, దేశభక్తి గీతాలు, వేదికపై వారి ఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకున్నాయి.వేదికపై పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థ సి.ఆర్.ఓ శ్రీ వెంకట్రావు, ప్రిన్సిపల్ శ్రీమతి శివకీర్తన, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నళిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రత్యేకతత్రివేణి విద్యాసంస్థలు మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ, ప్రతి విద్యార్థిలోని ప్రతిభా విత్తనాన్ని వికసింపజేస్తున్నాయి. ఈ ఏడాది 'ఫన్ ఫెస్ట్' ఆ సుదీర్ఘ ప్రయాణానికి మరో ప్రేరణాత్మక అధ్యాయంగా నిలిచింది.




## ప్రభుత్వం బీసీలకు బడ్జెట్లో అన్యాయం చేస్తే సహించం ప్రభుత్వం వైఖరికి నిరసనగా రంగంలోకి బీసీ సంఘాలు





**మొయినాబాద్(హైదరాబాద్), ఫిబ్రవరి 20,(నగర నిజం):** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రూ. 3.05 లక్షల కోట్ల బడ్జెట్ లో రాష్ట్ర జనాభాలో 61 శాతానికి పైగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంఘాల నేతలు మండిపడ్డారు. ఈ వివక్షకు నిరసనగా ఫిబ్రవరి 27న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద భారీ నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు. బీసీ ఇంటిలెక్చువల్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బడ్జెట్ గణాంకాలను విశ్లేషించి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. బడ్జెట్ అంకెల గారడీ – బీసీల వాటా ఎంత? బీసీ నేతలు ప్రభుత్వం ముందుంచిన ప్రధాన గణాంకాలు మరియు విమర్శలు ఇలా ఉన్నాయి: నిధుల మళ్లింపు: 21 బీసీ కార్పొరేషన్లకు కేటాయించిన రూ. 4,400 కోట్లలో ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని వారు ఆరోపించారు. కేటాయింపులు జం ఖర్చు: ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, రెండేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ. 2,060 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. వివక్షా పూరిత గణాంకాలు: రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రూ. 29 లక్షల కోట్ల బడ్జెట్ వ్యయం కాగా, అందులో బీసీలకు కేటాయించిన నిధుల్లో ఖర్చు చేసింది కేవలం 0.80 శాతం మాత్రమేనని వివరించారు. ఫీజు రీయింబర్స్ మెంట్: కాంట్రాక్టర్లకు రూ. 70 వేల కోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం, విద్యార్థుల చదువుల కోసం అవసరమైన రూ. 10 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు ప్రధాన డిమాండ్లు సబ్ ప్లాన్ అమలు: ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో కూడా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి రూ. 50 వేల కోట్లు కేటాయించాలి. స్కాలర్‌షిప్‌ల విడుదల: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే చెల్లించాలి. కార్పొరేషన్ల బలోపేతం: 21 బీసీ కార్పొరేషన్లకు కేటాయించిన నిధులను ఇతర పథకాలకు మళ్లించకుండా ఆయా కులవృత్తుల అభివృద్ధికి వెచ్చించాలి. దీక్షకు తరలిరావాలని పిలుపు బీసీల రక్తమాంసాలతో తయారైన బడ్జెట్‌లో వారికే వాటా లేకపోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని బాలరాజ్ గౌడ్ ధ్వజమెత్తారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బహుజన నాయకుడనని చెప్పుకుంటున్నారు కానీ, చేతల్లో మాత్రం ఒకే సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తున్నారు" అని విమర్శించారు. ఫిబ్రవరి 27న జరిగే ఈ నిరసన దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ మేధావులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ ఛైర్మన్ దుర్గయ్య గౌడ్, రాష్ట్ర కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్, బైరు శేఖర్ గంపుత్ర, ఎలికట్టె విజయ్ కుమార్, అంబాల నారాయణ, సింగం నాగేష్ గౌడ్, ఎర్రమాద వెంకన్న నేత, నాగభూషణం, బోయ గోపి, కర్నాటి మనోహర్, లింగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలేరు నియోజకవర్గ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వలిగొండ నాయకులు



**వలిగొండ ఫిబ్రవరి 20( నగర నిజం )** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలానికి చెందిన నాయకులు ఆలేరు నియోజకవర్గ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వలిగొండ మండలం కురుమ సంఘం అధ్యక్షులు కునపురి శంకర్, నాతాలగూడెం మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి పలు అంశాలపై ఎమ్మెల్యే గారితో నాయకులు చర్చించారు.

## రాష్ట్రస్థాయికి విద్యార్థిని ఎంపిక



**రాయికల్ ఫిబ్రవరి 20(నగర నిజం)** సీఎం కప్ ఆటల పోటీలు ఇటీవల జగిత్యాల లో జిల్లా స్థాయి లో నిర్వహించిన పోటీల్లో భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సల్లూరి వైష్ణవి బాడ్మింటన్ లో రాష్ట్ర స్థాయి లో ఆడేందుకు ఎంపికయిన వైష్ణవి ని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య , ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, కమారుద్దీన్, వేణుగోపాల్, రాజగోపాల్, సురేష్, పుష్పలత, భవాని,శైలజ, వంశీధర్ తదితరులు అభినందించారు.

## తూప్రాన్‌లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

- **అర్హులైన పేదలు దరఖాస్తు చేసుకోవాలి:**

**తూముకుంట నర్సారెడ్డి పిలుపు.**



**మెదక్ బ్యూరో : నగర నిజం :** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడిపాక నారాయణ గుప్తా, నాచారం ఆలయ చైర్మన్ పల్లెల రవీందర్ గుప్తా, మాజీ కౌన్సిలర్ నంద్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మామిళ్ల కృష్ణ, చిన్న నాగరాజుగౌడ్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు. పేదల గృహ కల సాకారం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలు లబ్ధి పొందాలని నాయకులు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేను కలిసిన జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారులు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 ( నగరనిజం ) :** రంగారెడ్డి జిల్లా తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి వారి సంఘం సభ్యులతో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, రంగారెడ్డి జిల్లా టీజీఓల డైరీ-2026 మరియు క్యాలెండర్ ను అందచేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్లకు ఇంటి స్థలాల కోసం రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సొసైటీ కి భూమిని కేటాయించాలని ఎమ్మెల్యేని అభ్యర్థించారు. అదేవిధంగా ఉద్యోగులకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా పరిష్కరించడానికి ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యేకు నివేదించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఇంటి స్థలాలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శాంతిశ్రీ, సైదమ్మ, జ్యోత్స్న, రాణి, పావని, మసూద్ అలీ, ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అజయ్ వీర్ రెడ్డి, తదితరులున్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE